epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 55 | ఆదివారం | 16.06.2024





# హైటెన్షన్

- బచ్చన్నపేటలో రాత్రికి రాత్రే వెలిసిన గుడిసెలు
- తీసివేయకుంటే చట్టపరమైన చర్యలు
- పోలీసుల హెచ్చరిక.. తగ్గని గుడిసెవాసులు

2లో..



గుడిసెలు తొలగిస్తే

## ప్రతిఘటిస్తాం

బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామ శివారులోని 174 సర్వే నంబర్ లో పేదలు వేసుకున్న గుడిసెలు తొలగిస్తే ఊరుకోబోమని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు.

2 లో



అధికారులు అభివృద్ధికి

## అడ్డు కావొద్దు

ఫారెస్ట్ అధికారులు అభివృద్ధికి అడ్డు కాకూడదని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పోడు భూముల సమస్యలపై సమీక్ష నిర్వహించారు.

3 లో

General News



# బచ్చన్నపేటలో హైటెన్షన్

- ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే వెలిసిన గుడిసెలు
- తీసివేయకుంటే చట్టపరమైన చర్యలు
- పోలీసుల హెచ్చరిక

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా బచ్చన్నపేటలో హై టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే గుడిసెలు వెలిశాయి. మండల కేంద్రంలోని గోపాల్ నగర్ సర్వే నెంబర్ 174 లోని 8 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ గుడిసెలు వెలవడంతో.. వాటిని తొలగించడానికి భారీగా స్పెషల్ పార్టీ పోలీసులు మోహరించారు. గుడిసె వాసులతో ఏసీపీ అంకిత్ కుమార్ సంప్రదింపులు జరిపారు. టనే గుడిసెలు తీసివేయాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడిసెలు తీసి వేసే ప్రసక్తే లేదని గుడిసె వాసులు తేల్చి చెప్పారు. ప్రభుత్వం తమకు ఇంటి స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని గుడిసె వాసులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా గుడిసెలు



వేయడం సరికాదని, తక్షణమే ఈ ప్రదేశాన్ని ఖాళీ చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే పైఅధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

# గుడిసెలను తొలగిస్తే ప్రతిఘటిస్తాం

## సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా:** బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామ శివారులో గల 174 సర్వే నంబర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు వేసుకున్నారని, పోలీసుల అరెస్టులకు, బెదిరింపులకు వెనక్కు తగ్గేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమంగా పోలీసు బలగాలతో పేద ప్రజలను చుట్టుముట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ఇల్లు లేని ప్రజలు వందలాదిగా తరలివచ్చి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేస్తే తొలగించేందుకు పోలీసులు మోహరించారన్నారు. జనగామ ఏసీపీ ఆధ్వర్యంలో స్పెషల్ ఫోర్స్ తో పాటు సివిల్ పోలీసులు పెద్ద మొత్తంలో అక్కడికి చేరుకున్నారన్నారు. 174 సర్వే నెంబర్ లో ఉన్న 8 ఎకరాల 16 గుంటల భూమి పై ఉన్న స్టేటస్కోను జిల్లా రెవెన్యూ కోర్ట్ రద్దుచేసి ఇట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. ఇందులో పేదలందరూ ఎర్రజెండాలు చేతపట్టి గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. మండల ఇన్చార్జి సుంచు విజేందర్, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, భూసాధన కమిటీ కన్వీనర్ పర్వతం నర్సింలు, మండల కమిటీ సభ్యులు వెంకటవ్వ, భూ



పోరాట కమిటీ కన్వీనర్ పర్వతం నరసింహులు, రవీందర్ రెడ్డి, రాములు, రాజవ్వ, ఎల్లయ్య, ఈదమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశాలకు ఎంపికలు

**జనగామ, మన చౌరాస్తా:** హైదరాబాద్ హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్లో 2024 - 25 సంవత్సరానికి గాను బాల బాలికలకు నాలుగో తరగతిలో ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా యువజన, క్రీడా అధికారి గగులోతు అశోక్ కుమార్ తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలకు ఈనెల 28, 29 తేదీలలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6 x 10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ వంటి తొమ్మిది రకముల పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇందులో అర్హత సాధించిన 20 మంది బాలురు, 20 మంది బాలికలను రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపికలకు పంపిస్తామన్నారు. వీరు రాష్ట్రస్థాయిలో జులై 9, 10 రోజున హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో జరిగే పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. జిల్లాస్థాయి ఎంపికలకు హాజరయ్యే బాలబాలికలు జనన ధ్రువీకరణ, కుల, స్టడీ ధ్రువీకరణ పత్రం, ప్రస్తుతం చదువుచున్న స్కూల్ నుంచి మూడో తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (ఒరిజినల్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు) తప్పక తీసుకు రాగలరని గుగులోత్ అశోక్ కుమార్ తెలిపారు.



# ఎగ్ కార్ట్స్ పంపిణీ

**వరంగల్, మన చౌరాస్తా:** ఎన్ఈసీసీ ఆధ్వర్యంలో జోనల్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అధ్యక్షతన ఆయన నివాసంలో 50 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు. వరంగల్ పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మార్తినేని ధర్మారావుతో కలిసి పంపిణీ చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ వరంగల్ రీజియన్ ప్రెసిడెంట్ వి.రామారావు, ఎన్ఈసీసీ వరంగల్ జోనల్ కమిటీ మెంబర్స్ సుబ్రహ్మణ్యం, బి.శ్రీనివాస్ రెడ్డి, డబ్ల్యూపీఎఫ్ఏ ఉపాధ్యక్షులు టి.శ్యామ్ సుందర్ రావు, జడ్పీ వైస్ ఛైర్మన్ శ్రీరాములు, ప్యాక్స్ ఛైర్మన్ వనం రెడ్డి పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రిని కలిసిన కిరణ్‌గౌడ్

**జనగామ, మన చౌరాస్తా:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ నేత నాగపురి కిరణ్‌గౌడ్ పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగామ జిల్లాకు అభివృద్ధి పనులకు ఎల్లవేళలా సహకారం అందిస్తున్న గొప్ప నాయకుడు అని కొనియాడారు.

Local News

## ఫారెస్ట్ అధికారులు

# అభివృద్ధికి అడ్డు కావొద్దు

■ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**హైదరాబాద్, మన చౌరాస్తా :** అటవీ అధికారులు అభివృద్ధికి అడ్డు కాకూడదని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనుసరి సీతక్క అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పోడు భూముల సమస్యలపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోడు భూములకు శాశ్వతమైన పరిష్కారం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టనుందన్నారు. అటవీ ప్రాంతాల్లో కొత్తగా వెలుస్తున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి అటవీశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసినా, ఏళ్ళుగా కొనసాగుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులను కొనసాగించేలా అధికారులకు ఆదేశాలివ్వాలని మంత్రి కొండా సురేఖను మంత్రి సీతక్క కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పథకాల అమలులో అటవీశాఖ మార్గదర్శకాలు ప్రతిబంధకాలుగా మారుతున్న నేపథ్యంలో ఈ దిశగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమావేశాల్లో పోడు భూముల సమస్యను లేవనెత్తి, కచ్చితమైన పరిష్కారాన్ని రాబట్టేలా చర్యలు చేపట్టాలని కోరారు. పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతుల విషయంలో అటవీశాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. అటవీ భూములను కాపాడుకుంటూనే, పోడు రైతులకు ప్రయోజనం కలిగేలా పోడు భూముల్లో ఉద్యానవన శాఖ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టి వారికి ప్రయోజనాలను కలిగించాలని కోరారు.

---

## రేపటి నుంచి సదరం స్లాట్ బుకింగ్ కు దరఖాస్తులు

**జనగామ, మన చౌరాస్తా:** ఈ నెల 17 నుంచి సదరం స్లాట్ బుకింగ్ కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20, 27, 28 తేదీలలో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నందున జిల్లాలోని అన్ని మీసేవ కేంద్రాలలో 17వ తేదీన సదరం స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి స్లాట్ బుకింగ్ రూ.35 మాత్రమే చెల్లించాలని, అంతకంటే ఎక్కువ వసూలు చేస్తే సదరు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. రెన్యూవల్ కు 100 స్లాట్లు, కొత్త వాటికి మరో 100 స్లాట్లు.. మొత్తంగా 200 స్లాట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.

---




www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way




**'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.**

సెల్ : 9676400812




## రవి కుటుంబానికి ఆర్థిక సాయం

**జనగామ, మన చౌరాస్తా:** జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు రవి కుటుంబానికి ఆ సంఘం నాయకులు రూ.1,09,725 ఆర్థిక సాయం చేశారు. రవి కూతురు సాంబరాజు భావన పేరుపై రూ.లక్ష రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన చెక్ ను అందజేశారు. మిగిలిన అమౌంట్ భార్య సాంబరాజు దివ్యకు అందజేశారు. రాష్ట్రంలో ఇంతవరకు ఏ సంఘం చేయలేని విధంగా పెద్దఎత్తున ఆర్థిక సహాయం చేసిన ఏకైక సంఘంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి చరిత్రలో నిలిచిందని గోపి రజక అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్థిక సహాయం చేసిన నేషనల్ ధోభి రిజర్వేషన్ సంఘ్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కమిటీ సభ్యులకు జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజకకు ధన్యవాదాలు తెలిపారు.

---




## చిల్డ్రన్స్ హోంను సందర్శించిన జడ్జి

**జనగామ, మన చౌరాస్తా:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప శనివారం జనగామలోని చిల్డ్రన్స్ హోంను సందర్శించారు. అక్కడ పిల్లల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఎలా చదువుకుంటున్నారు, ఆహారం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో పాటలు, పద్యాలు పాడించారు. టీచర్ల వలన ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్నానం చేయడానికి సబ్బులు, పేస్టు మొదలగునవి అందిస్తున్నారా, లేదా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీఫ్ ఎం.రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జ్యోత్స్న, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి, బాల సదన్ చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ వరునిక పాల్గొన్నారు.

---

## పశువుల అంగడి వేలం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా:** బచ్చన్నపేట గ్రామపంచాయతి పరుధిలో జరిగిన పశువుల సంత ద్వారా గ్రామపంచాయతీకి రూ.4 లక్షల 5 వేల ఆదాయం సమకూరగా తైబజార్ వాయిదా పడింది. ఎంపీడీవో రఘురామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వేలం పాటలు నిర్వహించారు. పశువుల వారాంతపు సంతకు రాష్ట్రంలోనే గుర్తింపు ఉంది. ఏటా సంత కౌలు నిమిత్తం నిర్వహించే బహిరంగ వేలం పాటలో గుత్తేదారులు పోటీ పడడంతో సంత రూ.లక్షల్లో పలుకుతుంది. పంచాయతీ పరిధిలోని పశువుల సంత వేలం రూ.3 లక్షల 89 వేలు పలికింది. ఈ వేలంలో మండలకేంద్రానికి చెందిన బొడిగం వెంకట్ రెడ్డి రూ.3.89 లక్షలకు వేలం దక్కించుకున్నారు. డక్క వేలం బసిరెడ్డిపల్లికి చెందిన తేలు అంజయ్య రూ.16 వేలకు దక్కించుకున్నారు. తైబజార్ వేలం వాయిదా పడినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# క్లీంకార
## బుడిబుడి అడుగులు

మన చౌరాస్తా, సినిమా : మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుందన్న సంగతి తెలిసిందే. నిత్యం ఫ్యామిలీ విషయాలు లేదంటే అత్తమ్మ కిచెన్ గురించి ప్రమోట్ చేస్తూ ఏదోక పోస్ట్ చేస్తుంటుంది. అలాగే మెగా ఫ్యాన్స్ కు కావాల్సిన ఇంట్రెస్టింగ్ విషయాలను కూడా పంచుకుంటారు. తాజాగా మెగా అభిమానులకు ఓ స్పెషల్ సర్ ప్రైజ్ ఇచ్చింది. శనివారం రామ్ చరణ్, ఉపాసన పెళ్లి రోజు. వీరిద్దరి వివాహం జరిగి నేటికి పన్నెండేళ్లు పుర్తవుతుంది. ఈ సందర్భంగా మెగా జంటకు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. అయితే తనకు విష్ చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపింది ఉపాసన. అలాగే మెగా ఫ్యాన్స్ అసలు ఉహించని ఫోటో షేర్ చేసింది. తనకు పెళ్లి రోజులు తెలిపిన అభిమానులకు థాంక్స్ చెప్పడంతో కూతురు క్లీంకార లేటేస్ట్ ఫోటోను పంచుకుంది ఉపాసన. ఆ ఫోటోలో క్లీంకార తన ఫాదర్ రామ్ చరణ్.. మదర్ ఉపాసన చేతులు పట్టుకుని నడవడానికి ప్రయత్నిస్తుంది. క్లీంకార క్యూట్ ఫోటో ఇప్పుడు నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ఉపాసన పోస్టుకు రామ్ చరణ్ రియాక్ట్ అవుతూ.. ఉప్సీ.. నీ బెటర్ హాఫ్ తో నేను చాలా సంతోషంగా ఉన్నానంటూ రిప్లై ఇచ్చారు. అలాగే హీరోయిన్ కాజల్ అగర్వాల్ రియాక్ట్ అవుతూ చరణ్, ఉపాసన దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపింది. ఇక సమంత, వరుణ్ తేజ్ సైతం మెగా జంటకు విషెస్ తెలిపారు.

ఇదిలా ఉంటే.. రామ్ చరణ్, ఉపాసన 2012లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. వీరికి 2023లో క్లీంకార జన్మించింది. పాప పుట్టినప్పటి నుంచి తన ముఖం చూపించకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది ఉపాసన. ప్రస్తుతం చరణ్ గేమ్ ఛేంజర్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. శంకర్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ కానుంది.